ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 84 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 4 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## నేడు దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్

**నీట్, నెట్ పరీక్షల లీకేజీపై నిరసన**

**సమగ్ర విచారణ చేపట్టాలని బంద్‌కు పిలుపు**

న్యూఢిల్లీ, జులై 3 (ప్రభాత ఉదయం): నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జులై 4న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఎన్టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాపై నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. కాగా, నీట్, నెట్ పరీక్షల లీకేజీపై పార్లమెంట్‌లో మోదీ సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నీట్, నెట్ మాత్రమే కాదు.. గత కొన్నేళ్లుగా ..మిగతా 2లో

# నల్లధనం, అవినీతిపై మరింత కఠినంగా ఉంటాం

**కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం**

**అవినీతి పరులు చట్టం నుంచి తప్పించుకోలేరు**

**మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు**

**రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోదీ**

**ప్రధాని ప్రసంగం మధ్యలో విపక్షాల నినాదాలు**

**తీవ్రంగా మందలించిన చైర్మన్ ధన్‌కడ్**

**నిరసనగా రాజ్యసభలో విపక్షాల వాకౌట్**



న్యూఢిల్లీ, జులై 3 (ప్రభాత ఉదయం): దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు. తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను ..మిగతా 2లో

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**మనీష్ సిసోడియాకు కూడా అదే వర్తింపు**

**25 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు**




న్యూఢిల్లీ, జులై 3 (ప్రభాత ఉదయం):బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యూడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యూడిషియల్ కస్టడీలో భాగంగా గత మూడు నెలల నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించిన సంగతి తెలిసిందే. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో ..మిగతా 2లో

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

**పగా ప్రతీకారాలతో విపక్షాలపై కేసులు**

**మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి**

**దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు**

మెదక్, జులై 3 (ప్రభాత ఉదయం):రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగవిరీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక ..మిగతా 2లో



## మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

**వనమహోత్సవంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి**

ఖమ్మం, జులై 3 (ప్రభాత ఉదయం): కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి ..మిగతా 2లో





## విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

**కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఏపిలో కలిపాయి**

**ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు**

**విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి**

**రైతురుణమాఫీపై ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు**

**అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, జులై 3 (ప్రభాత ఉదయం): ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని ..మిగతా 2లో

## కలెక్టర్ విధులకు ఆటంకం

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు**



కరీంనగర్, జులై 3 (ప్రభాత ఉదయం): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది. మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుతో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టం కింద కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 122, 126(2) కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు. జడ్పీ సమావేశం నుంచి తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా వెళ్తున్నారంటూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం అడ్డుకున్నారు. ఆమె వెళ్లే మార్గంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జడ్పీ ..మిగతా 2లో



## తోటి ఉద్యోగిపై మృగాళ్ల దాడి

**రియల్ ఎస్టేట్ సైట్ వద్దకు తీసుకెళ్లి అత్యాచారయత్నం**

**తప్పించుకున్న యువతి ఫిర్యాదుతో కేసు నమోదు**

2

## చర్లపల్లి నుంచి 213 మంది ఖైదీల విడుదల




**సత్ప్రవర్తన కారణంగా విడుదల చేస్తూ ప్రకటన**

**బంధువుల రాకతో సందడిగా జైలు ప్రాంగణం**

హైదరాబాద్, జులై 3 (ప్రభాత ఉదయం): చర్లపల్లి జైలు నుంచి మొత్తం 213 మంది ఖైదీలు విడుదలయ్యారు. ఖైదీల కోసం వచ్చిన కుటుంబసభ్యులతో జైలు ఆవరణలో కోలాహలం నెలకొంది. జైల్లో సత్ప్రవర్తన కనబర్చిన ఖైదీలను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఖైదీలను చర్లపల్లికి తీసుకొచ్చి విడుదలచేశారు. ఖైదీల విడుదలకు సంబంధించి హెూంశాఖ కార్యదర్శి ఇటీవల జీవో నెంబర్ 37 జారీ చేశారు. విడుదలైన ఖైదీల్లో జీవిత ఖైదీలతోపాటు ఇతర శిక్షలు పడిన ఖైదీలు కూడా ఉన్నారు. చాలారోజుల తర్వాత ఖైదీలు బయటికి రావడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆనందం ..మిగతా 2లో

# నల్లధనం, అవినీతిపై మరింత కఠినంగా ఉంటాం

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ వీరీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూర్ లో హింసను ప్రోత్సహిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు.11వేలకు పైగా ఎఫ్ ఐఆర్ హింసకు కారణమైన వారిపై నమోదు చేశామని, అందులో 500 మందిని అరెస్ట్ కూడా చేశామని ఆయన తెలిపారు. మణిపూర్ సమస్యను రాజకీయం చేయడం మానేయండని ప్రధాని విపక్షాలపై మండిపడ్డారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని మోదీ అన్నారు. హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. 2023 మేలో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్, కొండజాతి అయిన కుకీ వర్గాల మధ్య వర్గపోరు నడిచింది. దాదాపు ఇప్పటికీ వరకు ఆ అల్లర్లలో 200 మందికి పైగా చినిపోయారు. తాజాగా జూన్ లో కూడా మళ్లీ అక్కడ తెగలు ఘర్షణలకు దిగారు. అబాద్ధాలు చెప్పే వారికి నిజాన్ని వినే శక్తి లేదన్నారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వం పదేండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఇంకా ఇరవై ఏండ్లు మిగిలే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజ్యాంగాన్ని తాము గౌరవిస్తామని, రాజ్యాంగం వల్లే తాను ప్రధాన మంత్రిని అయ్యానని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వానికి రాజ్యాంగమే రక్ష అని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని మోదీ చెప్పారు. తమపై విపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మ లేదని, తమకే పట్టం కట్టారని అన్నారు. ప్రజాతీర్పును కొందరు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఎంత చెప్పినా విపక్షం వినకపోవడం బాధాకరమని పీఎం అన్నారు. అరవై ఏండ్ల తర్వాత వరుసగా ఒక పార్టీ మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోబోతున్నదని చెప్పారు. ఇదిలావుంటే రాజ్యసభలో విపక్షాల తీరుపై ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడుతుండగా రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు నీట్, మణిపూర్ అంశాలపై చర్చకు పట్టుబట్టారు. ప్రధాని అబద్దాలు చెబుతున్నారని నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం ప్రధాని ప్రసంగాన్ని విపక్ష ఎంపీలు బహి ష్కరిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో విపక్షాల తీరును ఛైర్మన్ ధన్కడ్ తప్పు పట్టారు. ఇది అత్యంత బాధకారమైన అమర్యాదకరమైన రోజన్నారు. ప్రతిపక్షాలతో చర్చలు జరిపి.. విజ్ఞప్తి చేసినా వినలేదన్నారు. వాళ్లు సభను కాదు.. మర్యాదను వదిలేశారంటూ వ్యాఖ్యలు చేశారు.విపక్షాలు రాజ్యాంగాన్ని అవమానించాయన్నారు. తనకు కాదు, వాళ్లు దేశ ప్రజలకు వెన్ను చూపారని... రాజ్యాంగానికి ఇంతకంటే ఘోర అవమానం ఉండదన్నారు. విపక్షం ఆత్మవిమర్శ చేసుకుంటుందని భావిస్తున్నానని ధన్కడ్ అన్నారు. ఈ క్రమంలో రాజ్యసభ నుండి బుధవారం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రస్తుత సమస్యలపై చర్చ జరపాలన్న ప్రతిపక్షాల నినాదాలను పట్టించుకోకుండా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ మాజీ చీఫ్, రాజ్యసభ ఎంపి సోనియాగాంధీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఆటోపైలెట్, రిమోట్ పైలెట్‌లతో ప్రభుత్వాన్ని నడపడానికి అలవాటు పడ్డారు. వారికి పనివిరీద నమ్మకం లేదు. వేచి చూడటమే వారికి తెలుసు అంటూ గత మన్‌మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ వారిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు ప్రతిపక్ష ఎంపిలు వాకౌట్ చేశాయి. ప్రతిపపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. విపక్షనేతను మాట్లాడేందుకు అనుమతించడం అంటూ నినాదాలు చేశారు. మాట్లాడేందుకు అనుమతించాలని ఖర్గే కూడా పదేపదే అభ్యర్థించారు. తాము తమ అభిప్రాయాలను తెలిపేందుకు అవకాశమివ్వాలని కోరారు. అసత్యాలు చెప్పడం ఆపండి. సిగ్గు పడండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఛైర్మన్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

## ఉపాధ్యాయులకు సన్మానం

గద్వాల, జూలై3(ప్రభాత ఉదయం) ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా గద్వాల జిల్లాలోని వివిధ పాఠశాలలను చెందిన ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. జిల్లాలోని బిజ్వారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న జి భరత్ తో పాటు ఐదుగురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు.



## మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

**మొదటి పేజీ తరువాయి...**

అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అనేక స్వచ్ఛంద పనుల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు భాగం అవుతున్నారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.



## తోటి ఉద్యోగిపై మృగాళ్ల దాడి

### రియల్ ఎస్టేట్ సైట్ వద్దకు తీసుకెళ్లి అత్యాచారయత్నం

### తప్పించుకున్న యువతి ఫిర్యాదుతో కేసు నమోదు

హైదరాబాద్, జులై 3 (ప్రభాత ఉదయం): మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు చేపట్టినా.. దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. తాజాగా మియాపూర్‌లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉ ంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి, జనార్దన్.. యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.... అక్కడి నుండి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## చర్లపల్లి నుంచి 213 మంది ఖైదీల విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

వెల్లివిరిసింది. జైళ్ల శాఖ అత్యున్నత స్థాయి కమిటీ మొత్తం 231 మంది ఖైదీల విడుదలకు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో 213 మంది ఖైదీల విడుదలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదముద్ర వేశారు. 213 మంది ఖైదీలను విడుదల చేస్తున్నట్లు జైళ్ల శాఖ డీజీ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. వివిధ జిల్లాల నుంచి ఖైదీలను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తీసుకువచ్చి, అక్కడ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వృత్తినైపుణ్య శిక్షణ కూడా ఇచ్చారు. అధికారిక పక్రియ అంతా పూర్తిచేసి ఇవాళ విడుదల చేశారు. అయితే ఖైదీలను షరతులతో విడుదల చేశారు. ఈ షరతుల ప్రకారం.. ప్రతి ఖైదీ బయటకు వెళ్ళిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని, లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో విధించిన శిక్షాకాలం పూర్తయ్యే వరకు వారి గ్రామ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో ప్రతి మూడు నెలలకు ఒకసారి హాజరు కావాల్సి ఉంటుంది. మళ్ళీ ఏదైనా నేరం చేస్తే రద్దు చేసిన శిక్షను తిరిగి అమలు చేస్తారు. జిల్లా అధికారి సదరు ఖైదీని గమనిస్తూ ఉండడంతోపాటు, ఆ ఖైదీని విడుదల చేసిన జైలుకు ఆరు నెలలకు ఒకసారి రిపోర్టును కూడా సమర్పించాలి.

## రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే విరీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల విరీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రోలడెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు విరీరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ విరీద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.



## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**మొదటి పేజీ తరువాయి...**

ఊరట ఇవ్వాలని, బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ బెయిల్‌ను ఇవ్వలేమని చెప్పింది. హైకోర్టు బెయిల్ తిరస్కరించిన నేపథ్యంలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నది. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి. అయితే కవిత.. ఈడీ, సీబీఐ కేసులకు సంబంధించి ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను ఈ నెల 1న ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మహిళ అనే కారణంతో కవితపై సానుభూతి చూపలేమని కోర్టు స్పష్టం చేసింది. ఒక విద్యావంతురాలిగా పలుకుబడి కలిగిన మహిళగా ఆమె చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో కవిత పాత్రతో పాటు ఆమెకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాల ఆధారంగా ఆమెకు బెయిల్ ఇవ్వాలా.. వద్దా? అనే నిర్ణయముంటుందని వెల్లడించింది. ఈడీ సేకరించిన సాక్ష్యాలను బట్టి ఢిల్లీలో కొత్త మద్యం విధానం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కవిత కూడా ఒకరని..ఈ కేసులో మరికొందరు నిందితులు కూడా ఆమె తరఫునే పనిచేశారని తేలిందని హైకోర్టు పేర్కొంది. ఫలితంగా ఆమెను ఓ నిస్సహాయ మహిళగా భావించలేమని కోర్టు స్పష్టం చేస్తూ ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.

## నేడు దేశవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని పరీక్షల పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యాశాఖపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. పరీక్షలు వారి జీవితాలకు సంబంధించినవని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు.మరోవైపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూలై 17న తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించగా.. ఆ రోజు తెలంగాణలోనే కాకుండా ఏపీలో కూడా సెలవు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలకు కూడా ఈ సెలవు వర్తిస్తుంది. ఆ రోజు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు. అలాగే ఈ నెలలో మరో సెలవు కూడా రాబోతోంది. జులై 27న పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి. ఎందుకంటే ఆ రోజు తెలంగాణ ప్రభుత్వం బోనాలు పండుగను పురస్కరించుకుని సెలవు ప్రకటించింది. తెలంగాణలోని ప్రధాన పండుగల్లో బోనాలు ఒకటి. 7 జూలై 2024న గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి మొదటి బోనం సమర్పించి బోనాలు ప్రారంభమవుతాయి. ఈ క్రమంలో జూలై 27వ తేదీని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించారు. ఆ రోజు శనివారం మరియు మరుసటి రోజు జూలై 28 ఆదివారం. ఈ లెక్కన రెండు రోజుల సెలువు రాబోతోంది.



## కలెక్టర్ విధులకు ఆటంకం

**మొదటి పేజీ తరువాయి...**

ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఇతర అధికారులు హాజరయ్యారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలతోపాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే హెూదాలో తాను విద్యాశాఖ ప్రగతిపై సవిరీక్ష నిర్వహించానని.. అందులో పాల్గొన్న ఎంఈవోలకు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు మెమోలు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యేతోపాటు భారాస జడ్పీటీసీలంతా డీఈవోను సస్పెండ్ చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభలో ఆందోళన పెరుగుతుండడంతో కలెక్టర్ పమేలా సత్పతి తన కుర్చీలో నుంచి లేచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే ఆమె ఎదుట నేలపై బైఠాయించారు. కొద్దిసేపు పోలీసులకు ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది. కలెక్టర్ వెళ్లిన తర్వాత సభలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ జడ్పీటీసీ సభ్యులు పరస్పర విమర్శలు చేసుకున్నారు.

## విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిని ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు



ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉ ంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, వీరీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ వీరీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

## సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు



గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై (ప్రభాత ఉదయం)సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు ప్రజలకు సూచించారు. బుదవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో ఐజ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు , ఐ జ ఎస్సై విజయ్ భాస్కర్ సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే పెండింగ్ బిల్లుల కోసం ఏదైనా ప్రభుత్వ శాఖ వారు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎం ఎస్, ఈ మెయిల్స్ ద్వారా గాని, whatsap,twitter ద్వారా వచ్చే blue కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఐపీఎల్ , ఇతర క్రికెట్ మ్యాచ్ ల సందర్భంగా యువత ఐపీఎల్ డ్రీమ్ లేవెన్ అప్లికేషన్ లో ఇన్వెస్ట్మెంట్ పెట్టి రెండు టీమ్‌లలో బెస్ట్ ఒక టీమ్ను సెలెక్ట్ చేసుకుంటారని వారు ఆడే ర్యాంకు ను బట్టీ తద్వారా పెట్టిన అమౌంట్ కు అదనంగా డబ్బుల వస్తుంటాయాని ఆ క్రమం లో సైబర్ నేరగాళ్లు అప్లికేషన్ లు పంపించి మేము మంచి టీం ను సెలక్ట్ చేస్తాము అని చెప్పి మన యూజర్ ఐడీ అడుగుతారని అవి మనం ఆశకు పోయి ఇచ్చినట్లు అయితే పలితంగా మన డేటా వాళ్ళకు వెళ్లిపోవడం వాళ్ల డబ్బులు కోల్పోవడం జరుగుతుందని , మరో విధంగా ఫెడెక్స్ కొరియర్ పేరుతో మన ఫోన్ లకు కాల్ చేసి పోలీసులము అంటూ మీరు పెట్టిన ఆర్డర్ లో డ్రగ్స్ వచ్చాయని కావున మిమ్ములను అరెస్ట్ చేస్తామని లేడంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ కూడా డబ్బులు వేయకుండా లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్థయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మిసో లో ఆన్లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ళు మోసం చేసే ప్రయత్నం చేస్తారని అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి NCRP portal (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సెప్టిక్ ట్యాంకు స్థలంలో గోడ కట్టిన మున్సిపల్ అధికారులు

# పార్కు స్థలాలు కబ్జా కాకుండా చూస్తాం

## డిప్యూటి కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, జూలై3(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీలో గల సెప్టిక్ ట్యాంకు స్థలం ముందు భాగంలో అదికారులు బుధవారం ప్రహరీ గోడ నిర్మించారు . గతంలో సెప్టిక్ ట్యాంకు కు కోసం కేటాయించిన స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉండడంతో కొందరు కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి 200 గజాల విలువైన స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఫారూఖ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫరీద్ లు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ , టౌన్ ప్లానింగ్ ఏసీపీ అబ్దుల్ ఖాదర్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ నరేందర్ గౌడ్ ఆ స్థలాన్ని సందర్శించి అది జీహెచ్ఎంసీ స్థలమేనని తేల్చారు. ఆ స్థలంలో బుధవారం ప్రహరీ గోడ నిర్మించి బ్యానర్ ఏర్పాటు చేశారు.




సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి వాటిని అప్పచెప్పిన పోలీసులు

# రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో చోరికి గురైన 24 సెల్ ఫోన్లు స్వాధీనం

బుద్వేల్, జూలై3(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 24 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటి యజమానులకు అప్పగించారు . బుధవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం లో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 24 మంది తమ సెల్ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేసారని తెలిపారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని వాటి యజమానులకు అప్పగించామన్నారు. టెలి కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ సీఈఐఆర్ పోర్టల్ ప్రవేశపెట్టిందని, ఎవరైనా తమ ఫోన్ చోరీకి గురైనప్పుడు ఆ పోర్టల్ లో ఫిర్యాదు చేయవచ్చున్నారు.

## బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేటర్ల పై దాడి చేసిన ముగ్గురితో పాటు ఇతరులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు


బుద్వేల్, జూలై3(ప్రభాత ఉదయం): గత ఆదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన హరితహారం కార్యక్రమం లో మేయర్, మాజీ మేయర్ వర్గీయులు గొడవకు పాల్పడడం కొట్టుకోవడం గురించి తెలిసిందే... ఈ సంఘటనలో తమపై దాడి చేసిన వారి గురించి కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్ రెడ్డిలు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను కులం పేరుతో తిట్టి చొక్కా చింపి వేసి గాయపరిచారని కార్పొరేటర్ చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు హరీష్ గౌడ్, శివా గౌడ్, మల్లేష్ గౌడ్, ఇతరులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



# గద్వాల అభివృద్ధి కోరే ఎమ్మెల్యేవి అయితే నీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని డిమాండ్

## గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై3(ప్రభాత ఉదయం) బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిజంగా గద్వాల అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరాలంటే, మొదటి నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు... గద్వాల ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేరికను టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి తిరస్కరించాలని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు....గత ప్రభుత్వం అధికార పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే,అవినీతి అక్రమాలు చేసి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలే చెప్పుతారు... ప్రతి అభివృద్ధి పథకంలో చేసిన స్కాం లను బయటపడతాయనే పార్టీ మార్పుకు కంకణం కట్టుకున్న గద్వాల ఎమ్మెల్యే,ఇప్పుడు పార్టీ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని తమ కార్యకర్తలతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు,ఓట్లు వేసిన ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.




ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అభ్యర్థి సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రేమ్ రాజ్

గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై3(ప్రభాత ఉదయం)గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన ప్రేమ్ రాజ్ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ముచ్చోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిన్న గోవిందు కుమారుడు ప్రేమ్ రాజ్ పోలీస్, రైల్వేశాఖ ప్రభుత్వ రంగంలో నిర్వహించిన పరీక్షలలో విడుదలైన ఫలితాలలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. బుధవారం ప్రేమ్ రాజ్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... అక్షరాస్యతలో వెనుకబడి ఉండే ప్రాంతంగా గుర్తింపబడిన గట్టు మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి సిఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో విద్యారంగం అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకోవడం వల్ల మంచి ఉద్యోగం సాధించే విధంగా అవకాశం కలిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను కచ్చితంగా చదివించాలని సూచించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న గోవింద కుమారుడు ప్రేమ్ రాజు కష్టపడి ఇష్టంగా చదివి ప్రభుత్వ రంగా ఉద్యోగాలను సాధించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకవచ్చారన్నారు. ప్రేమ్ రాజ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

%ి11:24 జూఎ, 3/7/2024ి ఖఝఝఎ: జుఅస




# రైతుబంధు విధివిధానాలను సూచించిన రైతులు

## బొమ్మ దవణాకర్ గౌడ్

శంషాబాద్, జూలై 3( ప్రభాత ఉదయం) ప్రభుత్వం రైతులకు అందజేసే రైతుబంధు పథకం కింద రైతులను ఏ విధంగా ఎంపిక చేయాలని దానిపై స్థానిక రైతులు పలు సూచనలు చేసినట్లు చిన్న గోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ వివరించారు. చైర్మన్ దవణాకర్ గౌడ్ అధ్యక్షతన బుధవారం చిన్న గోల్కొండ సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు రైతుబంధు పథకం పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. సాగు చేసే మొత్తం భూమికి రైతుబంధు ఇవ్వాలని కొంతమంది రైతులు సూచించారని మరి కొందరు రైతులు ఐదు ఎకరాల భూమికి రైతుబంధు వర్తింపజేయాలని కోరినట్లు తెలిపారు. సమావేశంలో ప్రభుత్వపరంగా రైతులకు అవసరమైన విత్తనాలు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందజేయాలని కోరారు. రైతులు సూచించిన సూచనలను ప్రభుత్వానికి పంపనున్నట్లు దవణాకర్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కవిత. ఏఈఓ రాఘవేందర్ . సహకార సంఘం డైరెక్టర్లు మంచర్ల మోహన్రావు. దేవేందర్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. విజయలక్ష్మి. రూప. బాల్య నాయక్. రఫీకుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


# పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజల కోసం ఉపయోగపడేలా చూడాలి

## కాంగ్రెస్ నాయకుడు పలుగుచెరువు మహేష్

బుద్వేల్, జూలై3(ప్రభాత ఉదయం) : ఉప్పర్ పల్లి లోని సోలి టైర్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో గల ఒక వెయ్యి 11 గజాల పార్కు స్థలాన్ని కాపాడి ప్రజల కోసం ఉపయోగపడేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగు చెరువు మహేష్ , అనుముల జాన్ పాల్ , పి శ్రీనివాస్ తదితరులు మున్సిపల్ కమిషనర్ కె రవికుమార్ ను బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు. పార్కు స్థలానికి చెందిన సర్వే నివేదికతో పాటు గతంలో జనచైతన్య హౌసింగ్ సొసైటీ వారు మున్సిపల్ అధికారులకు చేసిన గిఫ్ట్ డీడ్ జిరాక్స్ ను డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు అందజేశారు. పార్కు స్థలాన్ని ఆక్రమించిన పాఠశాల నిర్వాహకులు అందులో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి, గోడకట్టి బయటి వారిని రాకుండా చేశారన్నారు. ఈ స్థలం పై విచారణ జరిపి విలువైన పార్కు స్థలాన్ని కాపాడి స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ను కలిసిన వారిలో డి స్వామి దాస్ , ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ కు ఫిర్యాదు చేస్తున్న పలుగు చెరువు మహేష్, తదితరులు




సర్వే రిపోర్ట్ లో పార్కు స్థలం ఉన్నట్లు చూపుతున్న మ్యాప్

# విద్యతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం






## ఎమ్మెల్యే కృష్ణమ్మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 3(ప్రభాత ఉదయం)తరగతి గదులలో బోధించే విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గట్టు మండలం పరిధిలోని వాయిలకుంట తండా రూ.12 లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు గది, తారాపురం గ్రామంలో రూ.12 లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు గది, ముచ్చోనిపల్లి గ్రామంలో రూ.12 లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు గదని గద్వాల ఎమ్మెల్యే ప్రారంభించారు. తప్పెట్ల మొర్సు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల కాంపౌండ్ వాల్ , ఆధునిక భవనాన్ని ఎమ్మెల్యే బండ్ల ప్రారంభించారు. అనంతరం తప్పెట్ల మొర్సు గ్రామంలో పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సహబంతి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా మొదటి విడత నియోజకవర్గంలో కొన్ని పాఠశాలను ఎంపిక చేసి నిర్మించినట్లు తెలిపారు. గతంలో ఈ గ్రామాలలో సరైన పాఠశాల లేక పిల్లలు చదువుకోలేక ఇబ్బందులు పడేవారని తొలి సిఎం కేసీఆర్ నాయకత్వంలో పాఠశాలలను ఏర్పాటు చేసుకొని జరిగిందన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు చదువుకోవాలని ముఖ్య లక్ష్యంతో గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా ఉచితంగా స్కూల్ యూనిఫామ్ మధ్యాహ్నం భోజనము, క్రీడా ప్రాంగణము, గురుకుల పాఠశాలలను చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజనము హాస్టల్ సౌకర్యము ఇంగ్లీష్ విద్యను అందిస్తూ ప్రవేట్ పాఠశాలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని గొప్ప లక్ష్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలు కూడా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యను అందిస్తూ పిల్లలు బడికి పెద్దలు పనికి అని నినాదాన్ని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామాలలో పిల్లలకు బడిలో పంపేయాలి చదువుకోవడం వల్లనే నేటి సమాజంలో చదువు ఉంటేనే జ్ఞానం తెలివి లభిస్తుంది. భవిష్యత్తులో మీ పిల్లలు అత్యంత స్థాయికి ఎదిగి మీకు గ్రామానికి మంచి పేరు ఇచ్చే పైకి విధంగా కృషి చేయడానికి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గ్రామాల అభివృద్ధి కోసం నా వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడూ ఉ ంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, %ూాజూ% ఛైర్మన్ వెంకటేష్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీటీసీ ఆనంద్ గౌడు, రంగస్వామి, పారిజాత, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఇమాన్, మండలం కో ఆప్షన్ నెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు, గద్వాల తిమ్మప్ప ,ఆలూరు రామయ్య శెట్టి, ఆంజనేయులు గౌడ్, మహేశ్వర్ రెడ్డి,చిన్న గోవిందు, జయన్న రామకృష్ణ నాయుడు, నరేందర్ నాయక్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.జెడ్పిటిసి బాసు శ్యామల, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీలు ఆనంద్ గౌడు, రంగస్వామి, పారిజాత జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఇమాన్, మండలం కో ఆప్షన్ నెంబర్ వహబ్ సబ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు, గద్వాల తిమ్మప్ప , శ్రీనివాస్ రెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి, మహేశ్వర్ రెడ్డి,చిన్న గోవిందు,రామకృష్ణ నాయుడు, షాద్రిక్ , నర్సింహులు సోమశేఖర్ , ఆంజనేయులు జయన్న , మూణ్య నాయక్ సోమ్లానాయక్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పదవి కాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయం

### ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర నియోజకవర్గం లోని అడ్డాకుల , చిన్న చింతకుంట మండల కేంద్రాలలో ఎంపీపీ, ఎంపీటీసీలకు పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా చిన్న చింతకుంట మండల కేంద్రంలో పలువురు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్ లు పంపిణీ చేసి, అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి, తదనంతరం హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే జియంఆర్ ప్రారంభించారు.




## డిసిపి రాజేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

## కొండ పరమేష్ గౌడ్

శంషాబాద్. జూలై 3(ప్రభాత ఉదయం) సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ డీసీపీగా నియమితులైన రాజేష్ ను శంషాబాద్ మున్సిపల్ బిజెపి నాయకుడు కొండా పరమేష్ గౌడ్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిపి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజేష్ ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు దొడ్డే పెంటయ్య. దామోదర్ గౌడ్ తదితరులు ఉన్నారు.




కాకతీయ ప్రైవేటు పాఠశాలలో

## పాఠ్యపుస్తకాలు పట్టుకున్న ఏబీవీపి విద్యార్థులు

### పాఠశాలలో పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 3(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, స్కూలు యూనిఫామ్స్ నిల్వ ఉంచారన్నా సమాచారంతో బుధవారం ఏబీవీపీ విద్యార్థులు పాఠశాలలో అకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, బుక్స్ ఉన్నాయని గుర్తించి మండల విద్యాశాఖ అధికారికి సమాచారం అందించారు. ఎంఈఓ కాకతీయ పాఠశాలలో ఒక గదిలో నిల్వ ఉంచిన పరిశీలించారు. నిబంధనల విరుద్ధంగా బుక్స్ ఉన్న గదిని సీజ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఇతర ఇతర సామాగ్రి విద్యార్థులకు అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు





# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట..

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ..

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

శంషాబాద్,జులై03(ప్రభాత ఉదయం) గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తాను నిరంతరం పనిచేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రూ.1.23 కోట్ల నిధులతో బుధవారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు,బీసీ కమ్యూనిటీ హాల్,పాఠశాల అదనపు తరగతి గదులు, వివిధ అభివృద్ధి పనులను శంషాబాద్ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్,జడ్పీటీసీ నీరటీ తన్వీరాజ్ తో కలిసిఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించి నిధులు తీసుకొచ్చి ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జడ్పిటిసి తన్వి రాజు నర్కుడ గ్రామంలో ప్రత్యేక నిలువు తీసుకొచ్చి అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందిచారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని,ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉ ందన్నారు.మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు.ప్రతిఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బుర్కుంట సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరులో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ

### మానవత్వం చాటుకున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజస్వామి





మొయినాబాద్ జులై 03( ప్రభాత ఉదయం) మండల పరిధిలోని చిలుకూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చిలుకూరు మానవత్వం చాటుకున్న బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ బుధవారం నోటు పుస్తకాలను పెన్నులు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో సమకూర్చిన నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించే ప్రయత్నంలో సమాజంలోని ఉన్నత స్థాయిలో ఉండేటటువంటి వారు మరియు ఐశ్వర్యవంతులైన వారు అందరూ ముందుకు రావాలని .....ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంచి సహకారాన్ని అందించాలని కోరారు. విద్యార్థులు కూడా ఉన్నతంగా చదవాలన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ఈ ప్రాథమిక పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందించడానికి ఎంతో తోడ్పడుతుంది అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య, సహోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,రాజశేఖర్ రమాదేవి, రాజు, చిలుకూరు బాలాజీ దేవాలయం సేవా బృందం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.